లూసీ ఆమె మాధుర్యమైన చిన్నపేరు. ఆమె న్యాయకళాశాలలో చదువుచుండెను. ఉపాధ్యాయులందఱు ఆమెని సదా ప్రేమించుచుండిరి. కళాశాలాధ్యక్షులకుకూడ ఆమెయెడల విశేష ఆదరణకలదు. ఆధ్యక్షుడు యేదైన ప్రబంధసంబంధమైన కఠినసమస్య నెదుర్కొనవలసి వచ్చినచో, నాసమస్యను విడదీయుటకు తనకు తోచనపుడు లూసీని పిలిపించుచుండెను. ఆమెతోడనే ఆ కఠినసమస్యను విశదీకరింపుచుండుట కలదు. ఆధ్యక్షుడు తనశిరముపైనుండి ఒక భారము తగ్గినట్లు భావించుకొనుచుండును. ఇయన ఆమెను తనపుత్రికవలె తలచుచుండెను. ఆమె సహపాఠకులుకూడ ఆమెను కడు ఆదరించుచుందురు. వాళ్లు తలచు "లూసీ చతురతాసంకలితవిజ్ఞత ఒకనాడు న్యాయాధిపతి స్థానము నాక్రమించగల"దని అనుచుండ ఆమె ఊరక వినుచు నవ్వుచుండును.

లూసీ ఎలబ్రాయముననున్నది. ఆమె శరీరము శుక్తిని పరిహసించును. ఆమె ప్రతిరోమమునందును కౌమార్య దీధితి మిణుగురుల చల్లుచుండెను. ఆమె ఆకృతినిర్మాణము హృదయాకర్షకమైనది. లూసీ రూపలావణ్యములచే సౌందర్యవతులని చెప్పదగిన ఏ యువతికిని తీసిపోవునది గాదు. ఆమె ఫ్రాన్సుదేశ సౌందర్య సభ్యతాస్థానమునందు భాగస్థురాలైనచో తప్పనిసరిగ విజయము ఆమెదే. లూసీ ఇంకను వివాహవేదిక నెక్కలేదు. కాని ఆమె తన హృదయమును చార్లెసుడారన్‌కు అధీనము చేసియున్నది. ఫ్రాన్సులో నీ విధముగ నిరువది యిరువదిరెండు వర్షముల వయస్సు వచ్చువఱకు తమ ప్రేమపాత్రన్యస్తము గానీక సురక్షితముగా నుంచుకొనగల్గిన వనితలు బహు తక్కువ. అగుగాక, లూసీ ఇప్పుడు డారనును తన ప్రేమలతకు సహకారము కాతగినవానినిగా నెంచెను. డారను యొక సాధారణయువకుడు. అతడు చాల బీదవాడు. లూసియొక్క సహాధ్యాయుడు. అతడి యోచనలు మిగుల స్వతంత్రములు. అతడు న్యాయ కళాశాలలో నిల్చి తన గంభీరభాషణల నుపన్యసించుచున్నపుడు విద్యార్థులెల్లఱు స్వాతంత్ర్యముయొక్క భవిష్యస్స్వప్నముల నెంచుచు మైమఱచుచుందురు. ఉపాధ్యాయులందఱు "చార్లెస్! నీవు ఒక స్వాతంత్ర్య జాతీయ విప్లవకారిసమితి సంచాలకుడవై ఫ్రాన్సునందు అపూర్వస్వాతంత్ర్యజాగ్రతను సృజింపజేయగలవు" అని వచింపుచుందురు. చార్లెసు వీనిని వినుచు స్వాతంత్ర్యసాగరతరంగములపై తన భావి జీవితనౌక ఉయ్యాలలూగుచుండుటను తిలకించుచుండెను.

౨

పరీక్షాదినములు సమీపింపదొడగెను. న్యాయ కళాశాలపిల్లలు ప్రాణపణముగ పరిశ్రమ చేయుచున్నారు. ఒకక్షణముగూడ నెవరు వ్యర్థముగా పోగొట్టుకొనుటలేదు. ఎల్లఱు తమతమ కార్యక్రమము నిర్మించుకొని, ఆ నియమానుసారము పఠనాది కార్యములను చేయుచుండిరి. ఇప్పుడు చదువుటయందు లగ్నమనస్కుడు కానివాడు కేవలము డారను మాత్రమే. కారణము అతడు వర్షాదినుండియు తీవ్రపరిశ్రమ చేసియుండుటయే కాని ఈసమయమును అతడు వ్యర్థముగా పోగొట్టక, భావియోచనలయందే గడుపుచుండెను. పరీక్షలో నుత్తీర్ణుడనైన పిమ్మట యేపని చేయవలయును? న్యాయవాదవృత్తియా? నావలన అట్టి కార్యమగుట అసంభవము. స్వతంత్రభావోన్మాదుడగు నొక యువకుడు ఎప్పుడు వకీలుగా నుండజాలడు. చార్లెసు ఇట్టి యుద్యోగములను గర్హించువాడు. అతని యుద్దేశము తా నొక సాంఘికవిప్లవకారుడగుటయే. అందువలన అతడు తన ఆశయమును

కార్యరూపమున బెట్టదలంచుచుండెను. కాని ఈ యుద్దేశమున నెట్లు సఫలత గాంచుట ? అను ప్రశ్నయే డారను ఎదుట జాగరితమగుచుండెను. అతడు ఈ విషయమయ్యే అతినిగూఢ విచారముచేయుచుండెను.

కాలము సునాయాసముగ గడచిపోవుచున్నది. మెల్లమెల్లగ మూడు మాసములు దాటినవి. నాడు పరీక్షాఫలితము వెలువడినది. లూసీ కళాశాలలో ప్రథమస్థానమున ఉత్తీర్ణురాలైనది. ఆమె ప్రేమించిన చార్లెసుడారనుగూడ ఉత్కృష్టముగానే ఉత్తీర్ణుడైనాడు. విద్యార్థిబృందము పరస్పరము సఫలతానేతలకు ధన్యవాదములు సమర్పించుకొనుటకు తత్పరులైరి. పలువురు విద్యార్థులు లూసీకి పరీక్షలో శ్రేష్టముగ ప్రథమస్థానమున ఉత్తీర్ణురాలైనందుకు ప్రశంసాపత్రమును పంపిరి. లూసీ యానందమునకు మేరయేలేదు. డారన్ లూసీ గదికిపోయి, "లూసీ! పరీక్షలో సర్వోత్తమముగ సఫలతను బొందినందుకు ఇవే అభిమతులు" అన్నాడు. లూసీ నమ్రతతో "నమస్కారములు. ఇదంతయు మీ కృపావిశేషమే!"

"నా[redacted]పావిశేషమా?"

"[redacted]

"ఎట్లు[redacted]

"ఎట్లన, మీ ప్రయత్నముచేతనే నేను ఇట్టి సాఫల్యతను బొం[redacted]గ్గలిగితిని."

"మంచిది[redacted]రన్! ఇవన్నియు పునశ్చరణము చేయుట వ్యర్థము. ఇప్పుడు మనము ఏమి చేయవలయునో చెప్పుము!" లూసీ ఆతని సంభాషణ మార్చుటకొఱకే ఈ ప్రశ్నను వేసెను

"నీవు చెప్పుము"

"మనము ఉభయులము కలసి స్లీడరుపని యారంభము చేయవలెనని నా మనస్సునకు తట్టుచున్నది. ఏమి బాగున్నది గదూ."

"లేదు. నేను ఈ ప్రస్తావనను ఏవగించుచున్నాను."

"అయిన మీరు ఏమి చేయుదురు?"

"ఏమి నీకు తెలియదా? నేను ఫ్రాన్సునందు జాతీయవిప్లవమును వ్యాపింపజేయుదును. ఒక విప్లవకారుడనై ధనవంతులు బీదవారిపైన ఇష్టమువచ్చినట్లు చేయు క్రూరదౌష్ట్యములను ప్రతిఘటింతును. స్త్రీల యెడల ధనవంతులు సల్పుచుండు అత్యాచారములను కూకటివ్రేళ్లతో పెకల్చివేసెదను. ధనవంతుడు, బీద అను భేదములేకుండ నిర్మూలముచేయుదును. అప్పుడే ఫ్రాన్సుదేశమునకు శాంతి లభింపగలదు. అన్యథా కాదు."

"అయిన డారన్ మీ జీవితము అత్యంతభీభత్సమును, భయంకరమునునై పోవును."

"కానిమ్ము. అందులకై నాకు నీషన్మాత్రమేనియు చింతలేదు."

"మఱి నేను?"

"నీ యభీష్టము న్యాయవాదినివి కావలెనని యున్నది. కాన న్యాయవాదినివేకమ్ము. పరమేశ్వరుడు నీ యిచ్ఛను నెరవేర్చును."

లూసీ అంతరికాభిలాష న్యాయవాదవృత్తి నవలంభింపవలయునని ఉన్నటుల డారను యెరిగి ఉండెను.

డారనుయొక్క స్వతంత్రోద్దేశములకు ఆమె సాయ మావశ్యకమైయుండెను. కాని ఆమె యొక నిరుద్దవిప్లవకారిణీ యువతీయొక్క కర్తవ్యమును జేయుగలదా యని డారను సందేహించుచుండెను. అందుచే లూసీకి న్యాయవాద వృద్ధిచేయుటకు సలహా యిచ్చెను.

మఱునాడు ప్రాతఃకాలమున లూసీ నిద్రలేచినపుడు, ఆమెకు తన పడకమీద నొకలేఖ కనుపించినది. దానిపై సుందరాక్షరములతో "లూసీకి" అని వ్రాసియుండెను. అత్యుత్కంఠతతో దానిని ఆమె చదివెను.

అంపు——

"ప్రియమైన లూసీ !

మన యుభయుల కార్యారంభ విచారణయందు అంతరమున్నది. నీవు న్యాయవాదినివి కావలయునని కోరుచున్నావు. మఱి నేను దేశసేవచేయ నభిలషించుచున్నాను. తొలుతనుండియు మన పరస్పర సంభాషణలయందు వకీలుపని జేయుటకు నీవు సోత్సాహివై యున్నట్లు నాకు స్ఫురించినది. అగుగాక, ఇప్పుడు అర్ధరాత్రమున నీ సెలవు నందకయే నేను వెడలిపోవుచున్నాను. ఎట కేగెదనో నాకే తెలియదు. నన్ను మఱచిపోవలదని మాత్రమే కోరుచున్నాను.

నే నిట్టి అసందర్భసమయమున వెడలి నీయడల నిజముగ మహత్తర అపచారము చేయుచున్నాను. మీదుమిక్కిలి నీ అమూల్యప్రేమను గెంటివేయుచున్నాను. కాని ఏమి చేయగలను? వివశుడను. దీనుల శోచనీయ దుర్దశయందు నీ అవాచ్యప్రేమకూడ తుచ్ఛముగ నాకగపడుచున్నది. నన్ను క్షమింపుము. చూడుము. ఒకవేళ ఈశ్వరానుగ్రహమున ఫ్రాన్సులో నెప్పటికి సంపూర్ణశాంతి నెలకొనునో, అప్పుడు మరల మనము కలిసికొనెదము. లేనిచో ఇదియే నా తుది జాబు.

నీ ప్రియమైన
చార్లెను."

లూసీకి జాబు చదువుటవలన ఖేదమోదములు రెండును అనుభుక్తమాయెను. కాని ఖేదము మాత్రము మిక్కుటముగానుండెను. ఆమెకు తన ప్రియతముడు తెలియకుండ పోయినందులకు అపరమిత దుఃఖము గలిగెను. ఆమె భావి ఆశాకమలము తుషారాచ్ఛాదితమాయెను. ఆమె భవిష్యజ్జీవితాకాంక్షలు విచ్ఛిన్నమయిపోయినవి. ఆమె అరవిరి వాంఛాపుష్పము వాడిపోయెను. లూసీ యోచనాగ్రస్తయై విచారములో మునిగినది. ఆమెకు ఈ యతులనీయ ప్రాపంచకమంతయు శూన్యముగాఁ గనుపింపసాగెను. ఆమె కర్తవ్యవిహీనయైపోయినది.

౪

"హత్య!"

"ఎవరిని!"

"ఆ దుష్టుడైన మార్క్విసుని."

"నిజము చెప్పుచున్నావా?"

"సోదరీ, ఎన్నడైన నీతో నే నబద్ధము చెప్పియున్నానా?"

"కాని నమ్మకము గలుగలేదు."

"అవిశ్వాసమునకు కారణము?"

"మార్క్విసు ఏదో సాధారణస్థితిలోనున్న మనుష్యుడు కాడు. అతడు ఒక ప్రతిష్ఠిత రాజోద్యోగి యగుటయే అవిశ్వాశమునకు కారణము. అతడు ఫ్రాన్సుదేశముయొక్క కుబేరతుల్యులైన ధనాఢ్యులలో గణింపబడినవాడు. వాని సౌధమునందు నిరంతరము కఠినమైన పహరా ఉండును."

"సరే, కాని ఇప్పుడు ఆ దుష్టుడు నరకమున విహరించుచుండును. సోదరీ, నేను అసత్యము చెప్పుటలేదు. నీవు రేపు కోర్టుకు పోయెదవా? బహుశా ఆ యువకుని కేసు న్యాయస్థానమున[illegible]వచ్చును. ఏమగునో చూడుము. ఆ యను[illegible]రించిన యువకు డెవడో గొప్ప సాహస[illegible]వాని పరమేశ్వరుడు రక్షించునుగాక!"

"సోదరీ, తప్పక పోదును. ఇ[illegible]ంతయు నేను పరిహాసముగానే భావించుచుం[illegible]. భగవంతుడు ఆయువకుని అవశ్యము రక్షించును. అతడెవరో నీ వెరుగుదువా?"

"సరిగా తెలియదు కాని బహుశః అతడు చార్లెనుడారను యేమో?"

"మంచిది సోదరీ, చాల ఆలస్యమయినది. ఇక నేను పోవుదును."

* * * *

ఆదినములలో మోన్స్యూరు మార్క్విసుని అత్యా

చారములు దినదినము వృద్ధిబొందుచుండెను. ప్రజలు వాని అపకృత్యములచే హృత్పీడితులై పోవుచుండిరి. సమస్తప్రజలు క్లీబభరితులై కుందుచున్నారు. ఎల్లరు మార్క్వ్యూసుకు విరోధులే. కాని ప్రత్యక్షముగా నెవరు వానికి చెఱుపు చేయజాలకుండిరి. అతడు ఒక యుచ్చపదవినున్న రాజోద్యోగి. శ్రీమంతుడు. కాబట్టి ప్రజలు అతడనిన భయపడుచుండిరి. కాని దేశారాధకులు అతడనిన మండిపడుచుండిరి. దుష్టుడగు మార్క్వ్యూసు ధనమదోన్మత్తతలో నుత్తములైన అనేక సాధ్వీమణుల సతీత్వాపహరణము చేయుచుండెను. ఎందఱి మానవతుల పాతివ్రత్యము నతడు తన అసురకృత్యములచే నాశము గావించెనో లెక్కింప నలవికాదు. ఫ్రాన్సుదేశమున అతడు ఘోరకార్యములయందు సుప్రసిద్ధుడు. నిరుపేద స్త్రీలు వాని పేరు విననదే దద్దరిల్లి పోవుదురు.

నేడు ఫ్రాన్సుదేశవాసులగు బీదజనులు సుఖశాంతములను ఊపిరి తీసుకొని మెసలుచున్నారు. నేడు ఫ్రాన్సులోని దారిద్ర్యపీడితులైన దేశీయులు సుఖస్వప్న[redacted]లన్ను గాంచగలిగిరి. నేడు ఘాతకుడగు మార్క్వ[redacted]ను [redacted]ంపినవానికి అనాధసాధ్వీమణులు స్వచ్ఛహృ[redacted] ఆశీర్వాదములు యిచ్చిరి. నిజముగ దుర్మార్గుల మృత్యువునకు ఎవరు వగతురు?

*

ప్రపంచము పరివర్తనశీలమని ఎవ[redacted]ము గానే వచించిరి. లూసీ ఎప్పుడైన న్యాయాధీశపదవిని అలంకరించునని యెవడైనా అనుకొనగల్గ[redacted]నా? కాని భగవంతుని మాయ అపారమైనది. నేడు ఒక యువకుని జీవితమరణములు ఆమె విచారణపై నిర్భరములైయున్నవి. ఏయువకుని ఆమె సదా ప్రేమించుచుండెనో, ఎవనిని తన ప్రేమకు పాత్రునిగా చేసికొనుటయే తనకు గౌరవప్రదముగా భావించుచుండెనో ఆ యువకుడే అతడు—నేడు తన ప్రియురాలి యెదుట అపరాధబోనులో నిలబెట్టబడును. లూసీ వాని మరణదండన తీర్మానము వినిపింపగలదు. రేపు యేమగునో? ఎవరికెరుక? హా ఈశ్వరా! కేవలము నాలుగువత్సరముల స్వల్పకాలములో నొక ప్రేమ మయజంటయొక్క జీవితమునందు ఎంతటి పరివర్తనము గలిగించితివి. వారు ఎప్పుడైన నొకరొకరు విరోధులు కాగల్గియుండిరా? తమ భవిష్యజ్జీవన సుఖస్వప్ననిషాలో మత్తులగుచుండిరి. నేడు ఆ ప్రేమ యుగళ జీవితమునందు ఎంత గొప్ప అంతరమున్నది—ఎంత తారుమారైనది!!

ఇదో, న్యాయాధీశురాలు వచ్చినది. అందరు లేచినిలచి అభివాదముచేసిరి. అపరాధిని బోనులోకి తీసికొనివచ్చిరి. ప్రభుత్వన్యాయవాది అపరాధిని ప్రశ్నించెను. 'యువకమహాశయా! మీ పేరు యేమి?'

“నన్ను ఒకప్పుడు ప్రజలు చార్లెసుడారను అని పిలుచుచుండిరి” అని యువకుడనెను.

న్యాయాధిపతియైన లూసీ డారను తనపేరు చెప్పుట విని త్రొట్రుపడెను. కాని తోడనే సమాలించుకొని గంభీరత వహించెను. ఆమెకు వారి కళాశాలదినములు స్ఫురణకు రాదొడగెను. డారనుగూడ ఇప్పుడు గంభీరముద్రితుడైనాడు. అతడును తన ప్రియునుగూర్చి ఏదియో యోచింపుచుండెను. లూసీ ఇంత స్వల్పకాలముననే, ఇంత యున్నతపదవిని బొందునని అతడు తలచియుండలేదు. వానికి గత జీవితయొక్క కొన్ని వర్షముల యనుభవము యోచనాగతమాయెను. కాని తక్షణమే అది యణగిపోయెను. అతడు వెంటనే తన స్థితిని యెఱిగి తన్నుతాను సమాలించుకొనెను. లూసీకి మాత్రము తాను స్వప్నదృశ్యమును జూచుచున్నట్లు ద్యోతకమగుచుండెను. ఆమెకు డారను చివరలేఖలోని “నన్ను మఱచిపోవలదు” అను శబ్దము జ్ఞప్తికి వచ్చినది. ఆమె కొంతసేపటివఱకు కింకర్తవ్యతా విమూఢయైనది. కాని శీఘ్రమే ప్రకృతిస్థయై అపరాధితో గంభీరస్వరమున డాకవ్ నీపైన మార్క్వ్యూ

సుని హత్యచేసిన నేరము ఆరోపింపబడియున్నదని నీకు తెలియునా?

“అవును” అని అభియుక్త కడువేగముగా సగర్వోత్సాహముతో జవాబు చెప్పెను.

“అయిన నీవే మార్క్విసుని చంపితివా?”

“అవును.”

“అందుకు కారణము?”

“కారణమా? ఎవరికి తెలియదు! మీరు ఒక ప్రధానన్యాయాధిపతులైయున్నారు. ఒకవేళ మార్క్విసును పరమదుర్మార్గుడును, క్రూరుడును అని చెప్పిన నన్ను మన్నింతురుగాక! అట్టివానిని నేను సహింపజాలను. ఇంతకన్న అధికము యేమి చెప్పను.”

“అతడు మీయెడల నెట్టి దౌష్ట్యమును చేసెను?”

“నాయెడల కాదు. నా అసంఖ్య సోదరీ సోదరులయెడల.”

“ఈ వాక్యము నీకు వ్యతిరేకముగానున్నది. ఇంకను యేమైన చెప్పుకొన దలచితివా?”

“లేదు” అని డారను అతిగంభీరతతో వచించెను.

లూసీ స్తంభితురాలైపోయెను. ఒకవేళ ఈసమయమున ఆమె న్యాయవాదినియే అయిఉండిన అపరాధిపక్షమున నిల్చి వెంటనే అతనిని విడిపించుకొనియుండును. కాని అయ్యో! ఏ న్యాయాధీశపదవికై లోకులు తమ ప్రాణములనైనను అర్పించుటకు సంసిద్ధులగుదురో, అదియే ఈసమయమున లూసీకి హృదయవిదారణమునకు హేతువాయెను. ఆమె ప్రియుని వాక్యములు, అతనికి విరుద్ధపక్షమున బుజువగుచుండెను. ఇంతియేగాక ప్రభుత్వన్యాయవాది అభియుక్తునికి వ్యతిరేకముగా నింకను ఎన్నియో ప్రమాణములను దాఖలుచేసెను. ఈ ప్రమాణములన్నియు లూసీ మనోవ్యధను నధికరించినవి. కాని గవర్నమెంటు వకీలు తన వ్యర్థప్రలాపములను విజృంభింపజేయుచునే యుండెను. తుదకు లూసీ కోపముతో ‘అపరాధి తనపైన మోపబడిన నేరమును స్వయముగా నంగీకరించుచున్నపుడు ఇంకను ప్రమాణములవలన నేమి ప్రయోజనము?’ అనెను.

ప్రభుత్వన్యాయవాది మెదలకుండెను. లూసీ ఒకపరి తన ప్రియుని ప్రేమమయదృక్కులతో వీక్షించెను. నేత్రములు అశ్రుపూరితములాయెను. ఒకదినము కళాశాలలో నాడబడిన నాటకములో ఆమెకు న్యాయాధిపతి పాత్రను, చార్లెసు డారనుకు అభియుక్తుని పాత్రను యిచ్చినదియు, అభియుక్తునకు తాను మరణదండ ఆజ్ఞయిచ్చినందుకు, ఉపాధ్యాయులు తన్ను యెంతయు శ్లాఘించినదియు గుప్పున స్మరణకు వచ్చెను. ఆహా! ఒకప్పుడెప్పుడో ఆడబడిన కృత్రిమ నాటకము, ఈ ప్రపంచ స్వాభావిక సత్యవేదికపై నిజముగ నాడబడునని ఎవరికి తెలియును? దీనిని ఈశ్వరలీలనుటకన్నను మన మేమి చెప్పగలము?

కేసుయొక్క పరిష్కారమునకు ఒకవారము తరువాత వాయిదా వేయబడెను.

౬

“ఉరియా! కాదు. ఎప్పుడును కాజాలదు. నేను నా ప్రియునకు స్వయముగా నోటితో ఉరిశిక్ష వినిపించుటయా? లేదు. కాని, నేను కర్తవ్యనిర్వహణమునకొఱకు బాధ్యను చేయబడియున్నాను. నేను న్యాయపీఠమున గూర్చుని అన్యాయమును ఎప్పుడు చేయజాలను. హత్యానేరమునకు మరణదండనయే అర్హము, అపరాధి తన నేరమును స్వయముగా నొప్పుకొనుచున్నాడు. నేను అస్వాధీనను. కర్తవ్యముగూడ ఒక వస్తువయే.”

ఇట్లు గొణుగుకొనుచు లూసీ లేచి తన గడియారమువైపు చూచుకొన వేళయైయుండెను. ఆమె కోర్టుకు పోవుటకు సిద్ధముగాసాగెను.

* * * *

న్యాయాలయమునకు పోగానే మొట్టమొదట

లూసి ఎదుటకు డారన్ కేసే వచ్చెను. ఒకసారి మనసార తాను ప్రేమించిన ఆ యువకునితో కలిసి మాటలాడవలెనని ఆమెకు తోచెను. కాని అస్వాధీన—అట్లుచేసిన ఆమె కర్తవ్యచ్యుతయగుట సంభవించును. ఆమె తన ఆదర్శధర్మమునుండి పడిపోగలదు.

కొలదిసేపు నిదానించి లూసీ కంపితగాత్రముతో తీర్మానమును వినిపించెను. "నేరస్తునకు చట్టనియమము ననుసరించి మరణశిక్ష విధించడమైనది. పదునేను దినముల తరువాత ఉరి తీయబడును."

"ఉరి, ఉరి" కోర్టు నలుదెసల ఈశబ్దమే వినపడెను. ఎవరి శ్రేయముకొఱకు మార్క్సును అంత మొందింపబడెనో, ఆ కడుపుకాలిన ప్రజలును, అనాథలైన విధవాంగనలును, వానిచే పరాభవింపబడిన కులస్త్రీలును ఎలుగెత్తి ఏడువసాగిరి. వారి క్లేశములకై ఈ యువకుడు తన ప్రాణములను బలి చేసి వేసెను. అపరాధియగు డారను హాసవదనుడైయుండెను. వాని వదనముపై నెక్కడ విచారచిహ్నములు పొడచూపలేదు.

పదునేను దినములు గడచుటకు ఎంతసేపు కావలయును. రేపు ఉదయము చార్లెసుడారన్‌ను ఉరి తీయబడును. ఈ దుఃఖపూర్ణప్రపంచమున యుండుటకు అతనికి యిది తుదిరేయి. అయ్యో! ఈ సుభాగ్య యువకునకు యేమేమి ఆశలుండియుండెనో? అతడు ఫ్రాన్సునందు ఒక అపూర్వ సాంఘికవిప్లవాందోళనమును వ్యాపింపజేయదలచుచుండెను. కాని పాపము వాని యిచ్ఛ సంపూర్ణముగా సఫలీభూతము కాలేదు. వాని నవవికసిత ఆశాకోరకము వృంతచ్యుతమాయెను. అటులయ్యును అతడు పరమశాంతముతో సంతుష్టుడై యున్నాడు. ఒకపాపిని చంపి చచ్చుచున్నానను సంతోషమే అత డనుకున్నట్లు కనుపించుచున్నది.

తెల్లవారెను. ప్రభాకరుడు తన అపరంజి కిటికీనుండి ముఖము వెలువరించెను. ఆ పవిత్రసమయమున చార్లెసుడారను దేవునిగూర్చి తన అంతిమప్రార్థన చేసెను. ఆహా! ఈప్రార్థన యెంత ప్రేమపూర్ణమును, ఎంత స్వార్థరహితమును ఎంత మాధుర్యమునునై యున్నది.

"యువకుడా కదులుము?" అని హంతకుడు నమ్రుడై చెప్పెను.

"పద" అనుచు డారన్ హంతకుని యనుసరించెను.

హంతకుడు—"అయ్యా, ఇదియే నా కడసారి వందనము గైకొనుము."

డారను ప్రేమభరితదృష్టితో హంతకునకై చూచెను. హంతకుడు మరల అయ్యా, "నేను అస్వతంత్రుడను" అనెను.

డారను హంతకుని అభిప్రాయమును గుర్తించి—స్వాధీనస్వాధీనతలకు యిప్పుడు ప్రమేయమేమి? ఇది నీ కర్తవ్యము.

ఇంతలో డారను వధ్యావేదికను సమీపించెను. ఉరికొలము నిర్ణయించువాడు డారన్‌ను వాని చివర యభిలాష యేమో చెప్పుమని అడిగెను. డారను వానికి ప్రత్యుత్తరము మాతృస్తవ మొనర్చుటకు మాత్రమే తనకుగల వాంఛను తెలిపెను. మాతృస్తుతి యనంతరము డారను హత్యావేదిక నెక్కెను. అతడు తన నలుదిశల పరికించెను. ఎవరినో అన్వేషించుచు, వాని తృషితనయనయములు ఒక స్త్రీవంకకు పరువిడెను. చార్లెసు కనుదోయినుండి అవిరళధారా వాహిని వెడలదొడగెను. అవి ప్రేమాశ్రువులు. వెల్లివిఱిసెను. ఆమె దృష్టియు, ఇతని దృష్టిని రొదురొక్కెను. ఇట్టి యనుపమ ప్రేమాశ్రుకణములే అతనికి ప్రత్యుత్తరములైయుండెను. ఆ ప్రేమమయ జంటకు ఇదియే తుదికలయుక. వారిరువురి హృదయములు తమతమ ప్రేమాశ్రువెల్లువలో [illegible]

పోసాగెను. ఆహా! ఈ కలయికయందు ఎట్టి అపూర్వత—ఎట్టి అనురాగపూర్ణత — ఎట్టి అకలంక ప్రేమ—ఎట్టి హృదయ నిర్మలత నిండియుండెను. ఈ అశ్రువుతే కొన్నివత్సరములనుండి కలయికలేని కొదువను పూర్తిచేసెను. చార్లెసును తన ప్రియురాలును ప్రేమనిబిడదృక్కులతో చూచుకొనుచు, కడకు డారను ఉరిత్రాటని తన కోమలకంఠమునకు తగిలించుకొని, ఈ పార్థివప్రపంచమునుండి శాశ్వతముగా సెలవు గైకొనెను.

౭

లూసీ న్యాయాధీశపదవిని త్యజించెను. నాటి నుండియు ఆమెను ఫ్రాన్సుదేశమున నెవ్వరు చూచి యుండలేదు.

అవును. ఆ భయానకకాళరాత్రిలో ఫ్రాన్సుదేశీయులు ఒక యోగినిని, ఆ ప్రాంత్య సాంద్రారణ్యమున తిరుగుచుండుటను మాత్రము అవశ్యముచూచిరి.

అఘోరనిశీధసమయమునగూడ గ్రామస్థులనేకులు ఆమె వెనువెంటనే ఫ్రాన్సుదేశ నిబిడాటవుల సంచరించుచుండువారు తప్పక ఆమెలో నేదియో దైవకశక్తి యుండియుండును.

—హిందీ అనువాదము.

సస్యలక్ష్మి

శ్రీమతి క. హేమల[illegible]కుమారిగారు

౧

ప్రాణికోటులరక్షించు భాగ్యలక్ష్మి
కర్షకావళిపాలిటి కనకలక్ష్మి
సౌఖ్యసంపదలొనగూర్చు సాధులక్ష్మి
సస్యలక్ష్మిరో నీకు సుస్వాగతంబు.

౨

పచ్చపచ్చని కెరటాల పరువులెత్తు
సస్యశ్యామలసుందర సాగరమున
తాండవించెడి నీదు సౌందర్యమునకు
పొంగిపోవు నాయెద నింగికెగసి.

౩

బాలభానునికిరణాల జాలువారు
హిమకణంబుల ముత్యాలసుమములట్లు
తలనుదాలిచి వెలలేని చెలువుమెరయ
సాగిరావమ్మ మాపాలిసస్యలక్ష్మి

౪

నిత్యకళ్యాణలక్ష్మికి నిలయమైన
పంటభూములలోనుండి బయలువెడలి
పరమపావనమైన నీపాదయుగము
మాదుగేహమునందిడి మనుపుమమ్మ.